
ఏడాకుల చెట్లతో..
ఉక్కిరి బిక్కిరి

చెట్లు పచ్చదనంతోపాటు నీడ, ఆహ్లాదంతో పాటు ప్రాణవాయువును ఇచ్చేవిగా ఉండాలి. కానీ జీవీఎంసీ యంత్రాంగం వేగంగా పెరిగే గుణం ఉన్న ఏడాకుల చెట్ల (ఇండియన్ డెవిల్ ట్రీ)ను నాటించి చేతులు దులుపేసుకుంది.వీటి వల్ల ప్రాణ వాయువు మాటెలా ఉన్నా ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. చూడముచ్చటగా కనిపించే చెట్ల మాటున మనిషిని అనారోగ్యం పాల్జేసే ఈ ఏడాకుల చెట్లను తక్షణం తొలగించాలని స్థానికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రాణాంతకంగా మారిన వైనం • జీవీఎంసీ 79, 85,86, 87వార్డుల్లో విచ్చల విడిగా చెట్లు

సాయంత్రం వేళ వికసిస్తున్న పూలు • దుర్వాసనకు ఊపిరాడక ఇబ్బందులు

ఆస్మా రోగులు పీల్చితే అనారోగ్యం • తొలగించాలని స్థానికులు, ప్రజా సంఘాల డిమాండ్


కూర్మన్నపాలెంలో ఏడాకుల చెట్లకు విరబూసిన పుష్పాలు

అగనంపూడి: జీవీఎంసీ 79, 85, 86, 87 వార్డుల్లో ప్రధాన రహదారుల కిరువైపులా 2014లో సంభ వించిన హుద్‌హుద్ తుపాను తర్వాత జీవీఎంసీ విరివిగా నాటించింది.ఈ చెట్ల కొమ్మలు నాటితే చాలు వెంటనే ప్రాణం పోసుకుంటాయి. ఇవి పెరగ డానికి నీరు కూడా ఎక్కువ అవసరం లేదు. ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన పని లేదు. దీంతో వీటిని విరివిగా నాటేశారు. ఈ చెట్లే ఇప్పుడు స్థాని కులకు ప్రాణాంతకంగా మారాయి.

ఏడాకుల పాలచెట్టు శాస్త్రీయ నామం ఆల్‌స్టోనియా స్కాలారిస్. దీన్నే సప్తపర్ణ (ఏడాకులు మిళితంగా ఏర్పడింది) అని, ఇండియన్ డెవిల్ అని కూడా పిలుస్తారు. ఈ చెట్లు సెప్టెంబర్ చివరి వారం నుం చి డిసెంబర్ వరకు పుష్పిస్తాయి. పూలు గుత్తులు గుత్తులుగా పూస్తాయి. ఈపుష్పాలు విడుదల చేసే ఘాటైన వాసనను భరించడం కష్టంగా ఉంటుంది. ఈ పూలు రాత్రి వేళల్లో పరాగ సంపర్కం కోసం కీట కాలను ఆకర్షిస్తాయి. ఆ సమయంలోనే దుర్వాసన వెదజల్లుతుంది. ఇవి వెదజల్లే వాసనలో అస్థిర జీవ రసాయనాలు ఉన్నాయి. వీటి ప్రభావం వల్ల అనేక


అగనంపూడి నిర్వాసితకాలనీలో గుత్తులు గుత్తులుగా పూసిన ఏడాకుల చెట్లు


పూల గుత్తులు

మందికి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా తుమ్ములు, ముక్కు బిగుసుకుపోవడం, తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు ఏర్పడతాయి. ఆస్మా ఉన్న వారు ఇంకా ఇబ్బంది పడతారు. తలనొప్పి, వాం తులు, కళ్ల మంటలు, కళ్ల వెంబడి నీరు కారడం, మరి కొంతమందిలో ఈ పుష్పాల పరాగరేణువులు చర్మంపై తీవ్రమైన అలర్జీని కలిగిస్తాయి.

100 మీటర్ల వరకూ వాసన

ఈ చెట్లు పూలుపూసే సమయంలో సుమారు వంద మీటర్ల దూరం వరకు వీటి వాసన వ్యాపిస్తుంది. దీంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 85వ వార్డు పెదమడక శివాలయం, సాయిబాబా గుడి, పైడిమాంబ ఆలయం, సాయినగర్ కాలనీ, 79వ వార్డు దేశపాత్రునిపాలెం, జాజులవా నిపాలెం, 86వ వార్డు కూర్మన్నపాలెం ప్రధాన రహదారి వెంబడి, రాజీవ్‌నగర్, 87వ వార్డు వడ్లపూడి ప్రధాన రహదారుల వెంబడి ఈ చెట్లను నాటారు. మొదట్లో దుర్వాసన ఎక్కడి నుంచి వస్తుందో అర్థం కాని పరిస్థితి ఉండేది. ఈ చెట్ల నుంచే ప్రమాదం పొంచి ఉందని తెలియడంతో తక్షణమే వాటిని తొలగించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

అలర్జీతో పాటు శ్వాస సమస్యలు



ఈ పూల నుంచి వచ్చే వాసన వల్ల ఊరిపితిత్తుల సమస్యతోపాటు అలర్జీ కూడా **వస్తుంది. ఈ వాసన పడనివారికి** వాంతులు, వికా రం, **ఊపిరి సలపని పరిస్థితి ఉంటుంది.** ఆస్మా **ఉన్న వారు ఈ వాసన పీల్చితే** ఆందోళనకర పరిస్థితి **వస్తుంది. దీర్ఘకాలం ఈ పుష్పాల** వాసన పీల్చితే **ఊరిపితిత్తులతోపాటు కొన్ని** సున్నితమైన **అవయవాలపై** ప్రభావం **చూపే** అవకాశం ఉంది.

–డాక్టర్ కిషోర్, జనరల్ ఫిజీషియన్

ఆరోగ్యానికి ఇబ్బందే



ఈ చెటకు మనిషికి ఎంత హాని కలిగించే లక్షణాలు ఉన్నా యో.. అదే రీతిలో జీవ వైవి ధ్యానికి ఉపయోగపడుతు న్నాయి. పుష్పాలు పురుగులను ఆకర్షించడం వల్ల చెట్లు పర్యావరణానికి మేలు చేస్తాయి. ఈ చెట్ల కొమ్మలు, ఆకుల నుంచి సేకరించే ఆల్కలాయిడ్‌లు శ్వాసకోశ సమస్యలు, జ్వరం, జీర్ణసంబంధ రోగా లను నివారించడానికి ఉపకరిస్తాయి. చెట్లు తొలగిం చే కన్నా పూలు పూసే సమయంలో చివర్లు కత్తిం చడం ద్వారా వాటిని నియంత్రించవచ్చు.

–శిష్టు ఖగేశ్వరరావు, బయాలజీ టీచర్

తొలగించాల్సిందే...



ప్రజల ప్రాణాలకు హాని కలిగిం చే ఇటువంటి చెట్లు పెంచడం నేరం. నీడతో పాటు కలపనిచ్చే చెట్లు పెంచితే మంచిది. సంర క్షణ బాధ్యత ఉండదనే ఒకేఒక కారణంతో వీటిని నాటారు. నాలుగు మాసాల పాటు ఈ చెట్ల వల్ల ఆ ప్రాంతంలోని వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టే బదులు వాటిని తొలగించడమే ఉత్తమ మార్గం.

– బి.భాస్కరరావు, ఎస్ఈజెడ్ ఉద్యోగి

ఊపిరి సలపడం లేదు



సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత ఏదైనా పని మీద రోడ్డుపైకి వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఊపిరి తీసు కోవడం కూడా కష్టంగా మారు తోంది. అలాంటి వృక్షాలను తొలగిస్తే మంచిది.

–వాడపల్లి రామచంద్రరాజు, కూర్మన్నపాలెం

క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

పెదగంట్యాడ: మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, అంతర్జా తీయ క్రీడాకారిణి అండిబోయిన లక్ష్మి అన్నారు. జవాన్ స్పోర్ట్స్ అధినేత సారిపిల్లి రంగబాబు ఆధ్వర్యంలో అయ్యన్నపాలెంలోని క్రీడా మైదా నంలో అథ్లెటిక్స్, బాక్సింగ్ పోటీలను ఆదివారం నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన వారు మాటాడుతూ విద్యార్థి దశలోనే క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. చదువుతో పాటు ఆటల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉం టుందని తెలిపారు. తల్లి దండ్రులు కూడా పిల్ల లను ఆటల్లో రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అండిబోయిన అప్పారావు, జీవీ రెడ్డి, వెంకటేష్, సతీష్, శ్రీనివాస్, అలీ, గురునాథ్, అప్పన్న పాల్గొన్నారు.

లిక్కర్‌పాలసీలో గీతకార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

పెదగంట్యాడ: కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన లిక్కర్ పాలసీలో గీత కార్మికు లకు తగిన ప్రాధాన్యం కల్పించాలని గీత సహ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెల్లుబో యిన నాయుడు కోరారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం పాలసీలో గీత కులాలకు చెందిన సొసైటీలకు కేటాయించిన 10 శాతం రాయితీని 20 శాతా నికి పెంచాలన్నారు. అలాగే టెండర్ల కోసం చెల్లించే రూ.2 లక్షలను గీత కులాలకు చెందిన సొసైటీలకు రిఫండబుల్‌గా నిర్ణయించాలని ప్రభుత్వానికి విన్నవించారు. గాజువాక, పెదగంట్యాడ మండలాల్లో గీత సొసైటీలకు దుకాణాలు కేటాయించే విధంగా చూడాలని కోరారు. సమావేశంలో పీత సన్యాసిరావు, నెల్లి సాధూరావు, అండిబోయిన సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగికి సత్కారం


ఉక్కు విశ్రాంత ఉద్యోగి నూకరాజును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి

అగనంపూడి: ఉక్కు విశ్రాంత ఉద్యోగి, వైఎస్సా ర్‌సీపీ ఎస్సీ సెల్ నాయకుడు గాలి నూకరా జును ఆదివారం గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఘనంగా సత్కరించారు. నిర్వాసితకాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో నూకరాజు సేవలను నాగిరెడ్డి కొనియా డారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, నాయకులు ప్రగడ వేణుబాబు, చిత్రాడ రమణ, ఎస్ఎటీ రమణ, బ్రహ్మం, నూకరాజు, శ్రీరాములు, సూరప్పారావు, వడ్లపూడి ఈశ్వరరావు, పారిప ల్లి తదితరులు పాల్గొన్నారు.

మూర్తి మాస్టారుకు పురస్కారం


ఆంగ్ల ఉపాధ్యాయుడు మూర్తిని సత్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

అగనంపూడి: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా జిల్లా సైన్స్ కమిటీ సభ్యుడు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఆంగ్ల ఉపాధ్యాయుడు డి.ఎస్.మూర్తిని శనివారం రాత్రి రోటరీ క్లబ్ నిర్వాహకులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఇప్పటికే మూర్తిమాస్టారు పలు పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను సహచర సిబ్బంది అభినందించారు.

ఉక్కు కార్మికులకు అండగా వైఎస్సార్‌సీపీ

గాజువాక మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి


మానవహారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, గురుమూర్తిరెడ్డి తదితరులు

గాజువాక: ఉక్కు కార్మికులకు అండగా వైఎస్సార్ సీపీ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి అన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధిం చుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా కార్మికులు 1333 రోజులుగా పోరాడుతున్నా కేంద్రం దిగిరాకపోవడం దారుణమన్నారు. విశాఖ ఉక్కు పోరాట కమిటీ ఆదివారం చేపట్టిన మానవ హారానికి సంఘీభావంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యం లో పాతగాజువాకలో మానవహారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా అసెంబ్లీలో తీర్మానం చేశామని, జీవీఎం సీలో కూడా తీర్మానం చేశారని, 123 మంది ఎంపీ లతో సంతకాలు చేసి పార్లమెంట్‌లో సైతం ప్రైవే టీకరణకు వ్యతిరేకంగా పోరాడామన్నారు. ఇదే అం శంపై రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి వేలాది మంది కార్యకర్తలతో జీవీఎంసీ నుంచి 25 కిలోమీ టర్ల పాదయాత్ర చేశారన్నారు. పార్లమెంట్‌లో బీజే పీకి పూర్తి మెజారిటీ ఉన్నప్పుడు సైతం ప్రైవేటీ కరణ అంశాన్ని ముందకువెళ్లకుండా నిరోధించగలి గామన్నారు. అధికారంలోకి వస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవే టీకరణ కాకుండా కాపాడుతామని కూటమి నాయ కులు బూటకపు హామీలు ఇచ్చారన్నారు. వారి మాటలు నమ్మి ప్రజలు భారీ మెజారిటీతో అధికారం ఇస్తే కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ, ఎల్ఎల్ టీసీ, ఎల్‌టీసీ, ఈఎల్ ఎన్కేష్‌మెంట్ వంటివి రద్దు చేశారని, జీతాలు లేకుండా చేశారని అన్నారు ఇప్పటి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా చంద్రబాబు మద్దతుపై ఆధారపడి ఉందని, చిత్తశుద్ధి ఉంటే కార్మికులకు అం డగా నిలబడి స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని కేంద్రంతో ప్రకటన ఇప్పించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లా డుతూ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, అఖిలపక్ష కార్మిక సంఘాలు, పార్టీల నాయకులు ఎ.మసేన్ రావు, మార్టుపూడి పరదేశి, రాజాన వెంకటరావు, పల్లా చినతల్లి, గంధ్రెడ్డి రామునాయుడు, దుర్గమ్మ, పిట్టా రెడ్డి, గొందేశి వెంకట రమణ, గొందేశి ప్రభాక రరెడ్డి, నమ్మి రమణ, గుజ్జి గణపతి, జెర్రిపోతుల ముత్యాలు, ఎన్నేటి రమణ,ఉరుకూటి అప్పారావు, గేదెల మధుసూదన్‌రెడ్డి, బొడ్డ గోవింద్, కులుకూరి మంగరాజు, సిరట్ల శ్రీనివాస్, చిత్రాడ వెంకట రమణ, ఎల్లేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన అధినేతలు నోరు విప్పాలి


దీక్షా శిబిరంలో పాల్గొన్న పరిరక్షణ కమిటీ నాయకులు

అగనంపూడి: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడ డానికి కూటమి ప్రభుత్వ పెద్దలు కదలిరావాలని సీపీఎం నాయకుడు సీహెచ్.నరసింగరావు కోరారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా కూర్మన్నపాలెంలో ఆదివారం చేపట్టిన 1333వరోజు రిలే దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వంలో భాగస్వాము లుగా ఉన్న టీడీపీ, జనసేన అధినేతలు చంద్ర బాబు, పవన్ కల్యాణ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని నోరు విప్పాలన్నారు. ఉక్కు యాజమాన్యం కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకు గండికొడుతున్నా, డిప్యుటేషన్ల పేరుతో బెదిరి స్తున్నా నోరు మెదపకోవడం చూస్తుంటే కూటమి నేతల తీరు అనుమానాలకు తావిస్తుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే విశాఖ ఉక్కు పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అయోధ్యరామ్, ఆదినారాయణ, రామారావు, పైడిరాజు, రామ్మోహన్‌కుమార్, జె.రామకృష్ణ, మహాలక్ష్మినాయుడు, కోమటి శ్రీనివాసరావు, జెర్రిపోతులు ముత్యాలు, వై.టి.దాస్, రమణ మూర్తి, ప్రసాద్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధన

పెదగంట్యాడ: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 77వ వార్డు పిట్టవానిపాలెం గ్రామంలో ఆదివారం అన్న సమారాధన నిర్వహించారు. కార్య క్రమాన్ని 77వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు బట్టు పైడిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు బట్టు అప్పలరెడ్డి, నాయుడు, పిట్ట వెంకటరెడ్డి, తాతారావు, పిట్ట సం జీవరెడ్డి, మిత్తిన అప్పలరెడ్డి, పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి స్పందన

గాజువాక: టీడీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆది వారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బీసీ రోడ్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో 306 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్టు నిర్వాహకుడు సనపల ఢిల్లీశ్వరరావు తెలిపారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జనసేన డాక్టర్స్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు ప్రారంభించారు. రక్తదా తలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్


అక్కిరెడ్డిపాలెంలో రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ వ్యవస్థ లేక ప్రమాదకరంగా ఉన్నాయి. గ్రామంలో రామాలయం వెనుక ప్రైవేట్ పాఠశాల సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు రక్షణ వ్యవస్థ లేకపోవడం తో ప్రమాదకరంగా ఉంది. ఈ ప్రాంతంలో విద్యా ర్థులు సంచరించడంతో తల్లిదండ్రులు భయప డుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆటో చార్జీలు అధికంగా వసూలు చేస్తే చర్యలు

• సౌత్ ట్రాఫిక్ సీఐ వెంకటరావు
• చార్జీల వివరాలు తెలిపేలా బోర్డు ఏర్పాటు చేయాలని సూచన


ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సౌత్ ట్రాఫిక్ సీఐ వెంకటరావు

అగనంపూడి: రైల్వే ప్రయాణికుల నుంచి నిబంధనల మేరకు, సహేతుకంగా ఉండేలా చార్జీలు వసూలు చేయాలని సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిల్లి వెంకటరావు సూచించారు. చార్జీల విషయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దువ్వాడ రైల్వేస్టేషన్ ఆటో స్టాండ్ డ్రైవర్లకు ఆది వారం రహదారి నిబంధనలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఆటో చార్జీలు అధికంగా వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల మేరకు ఆయన డ్రైవర్లకు సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమిం చి వసూలు చేయరాదని, ఆటో చార్జీలు తెలుపుతూ స్టాండ్ వద్ద చార్జీల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరోసారి చార్జీల విషయం లో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అలాగే డ్రైవర్లు రోడ్డు నియమాలు, నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

కారును ఢీకొన్న లారీ

ముగ్గురికి గాయాలు


డివైడర్ పైకి దూసుకుపోయిన కారు


ప్రమాదంలో కాలు విరిగిపోయిన అనురాధ

అగనంపూడి: కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టిన సంఘటనలో మహిళకు కాలువిరిగి పోగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగదాంబ ప్రాంతానికి చెందిన ఐఎంరావు కుటుంబసభ్యులు అనురాధ, సుజాతలతో కలిసి కారులో కొవ్వూరు వెళ్తున్నారు. అగనంపూడి సెక్టా ర్–1 కాలనీకి ఎదురుగా వచ్చేసరికి కారును వెనుక నుంచి లారీ ఢీకొంది. దీంతో కారు డివైడర్ పై నున్న వీధి దీపాల స్తంభాన్ని ఢీకొట్టి డివైడర్ పైకి దూసుకుపోయింది. దీంతో అనురాధ ఎడమ కాలు విరిగిపోయింది. మిగిలిన ఇద్దరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

సమష్టిగా ఇళ్ల నిర్మాణం చేసుకుందాం

అక్కిరెడ్డిపాలెం: బీహెచ్‌పీవీ ఎంప్లాయీస్ కో – ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం ఆదివారం భెల్ (హెచ్‌పీవీపీ) టౌన్ షిప్‌లోని గెస్ట్ హౌస్ ఆడిటోరియం (కళాభారతి)లో నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు ఎ.వెం కటరావు మాట్లాడుతూ ఫేజ్ 3 ఉద్యోగుల గృహ నిర్మాణాలను సమష్టి కృషితో తిరిగి నిర్మాణాలు చేపడదాం అని తెలిపారు.

జగన్మాతా నమో నమః

అగనంపూడి: శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవం గా నిర్వహిస్తున్నారు. వివిధ ఆలయాలతో పాటు మండల పాల్లో కొలువైన దుర్గమ్మ ఆదివారం లలితా త్రిపురసుం దరిగా దర్శనమిచ్చారు.

• జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి దుర్గాలమ్మ ఆలయం లో అమ్మవారిని లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరిం చారు. ఈ సందర్భంగా లక్కీడిప్ ద్వారా భక్తులకు చీరలు అందించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ చిత్తా గణేష్, కన కరాజు పాల్గొన్నారు. • 87వ వార్డు బొట్టవానిపాలెంలో లలితాత్రిపుర సుందరిగా భక్తు లకు దర్శనమిచ్చారు. కార్యక్ర మంలో ఉత్సవ కమిటీ నాయకులు బొట్టా అప్పల స్వామి, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు,ఈశ్వరరావు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి పం చాయతన ఆలయంలో అమ్మ


వాంబేకాలనీలో లక్ష్మీదేవి, గజ లక్ష్మీదేవి అవతారంలో..

వారు లలితా పరమేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు ముమ్మిడిశెట్టి ముత్యాలశెట్టి, కొల్లా అప్పలరాజు, మొగలపల్లి త్రిమూర్తులు, బొండాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

• జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలోని వైకుంఠ వేంకటే శ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని లక్ష్మీదేవి, గజ లక్ష్మీ దేవిగా అలంకరించారు. దొడ్డి రమణ, మంత్రి మంజుల పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో శ్రీ కుంచమాంబ, దుర్గమాంబ యూత్ ఆధ్వర్యంలో దసరా శర న్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.


శీలానగర్‌లో అమ్మవారిని పూజల్లో పాల్గొన్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష


అక్కిరెడ్డిపాలెంలో అమ్మవారిని దర్శించుకుంటున్న బొడ్డు గోవింద్ తదితరులు

అమ్మవారిని ఆదివారం వైఎస్సార్ సీపీ గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డు గోవింద్, రామిరెడ్డి, దర్శించుకున్నారు.

ఉక్కునగరం: ఉక్కునగరంలోని త్రిశక్తి దేవాలయంలోశ్రీమ హాదుర అన్నపూర్ణదేవిగా, శ్రీమహాలక్ష్మి అమ్మవారు సంతా నలక్ష్మిగా, శ్రీమహాసరస్వతి హంసవాహినీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.